మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
ఆదివారం | 24 | మే | 2026 | పేజీలు : 12

# సామాజిక బాధ్యతతోనే వర్చువల్ విధానంలో మహానాడు

- ప్రధాని మోదీ పిలుపుకు స్పందనగా చారిత్రాత్మక నిర్ణయం
- ప్రతి క్లస్టర్‌లో పసుపు జెండా రెపరెపలాడాలి... మహానాడు విజయవంతం చేయాలి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిశానిర్దేశం
- పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం

**నిమ్మాడ , మే 23 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని ఈసారి సామాజిక బాధ్యత, ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు మహానాడు నిర్వహణపై కీలక దిశానిర్దేశం చేశారు.దేశవ్యాప్తంగా ఇంధన సంరక్షణపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు, లక్షలాది మంది కార్యకర్తలు ఒకేచోటికి ప్రయాణించే పరిస్థితిని తగ్గిస్తూ, పర్యావరణ హిత దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నెల్లూరులో భారీ స్థాయిలో మహానాడు నిర్వహణకు ఇప్పటికే ఏర్పాట్లు చేసినప్పటికీ, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



2వ పేజీలో

## మున్సిపల్ మంత్రిని కలిసిన విష్ణు కుమార్ రాజు



2వ పేజీలో

**విజయవాడ , మే 23 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు శనివారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంత్రి తో ఎమ్మెల్యే చర్చించారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, తాగునీటి సదుపాయాల మెరుగుదలతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన

## భైరవవాక క్లీన్ స్వీప్ లో పాల్గొన్న గంటా, నాగబాబు







2వ పేజీలో

# ఉపాధికి చెదలు...

- ఈ ఉపాధి..ఎవరికి లబ్ది..!???
- లక్ష్యం అమోఘం... అమలులో నిర్లక్ష్యం..!?
- నిబంధనలకు విరుద్ధంగా యంత్రాల వినియోగం.!!?
- అయినా స్పందించని యంత్రాంగం..!??
- మీడియాపై బురద జల్లుతున్న అధికారులు!???

2వ పేజీలో



## విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఘోరం!

**పేద రోగులను పిండేస్తున్న ఆర్థోపెడిక్ విభాగం!??**

**విజయనగరం , మే 23 ( మనం న్యూస్ ) :** ప్రతి ఒక్కరూ దేవుని తర్వాత దేవుడిగా కొలిచేది వైద్యులను. అటువంటి వైద్య వృత్తిలో ఉంటూ ఒకపక్క ప్రభుత్వ వేతనం తీసుకుంటూ రోగుల రక్తం తాగే జలగల్లా మారుతున్నారు కొంత మంది వైద్యులు. ప్రజలకు సేవ చేయాలని కొంతమంది వైద్య వృత్తి ఎన్నుకుంటే మరి

2వ పేజీలో

## సామాజిక బాధ్యతతోనే వర్చువల్ విధానంలో మహానాడు

**ఒకటి తరువాయి** నాయుడు మార్గదర్శకత్వంలో హైబ్రిడ్ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 1,848 క్లస్టర్లలో భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసి, అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జరిగే మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మహానాడును "పసుపు పండుగ"లా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు."ప్రతి క్లస్టర్ కేంద్రం పండుగ వాతావరణంలో కనిపించాలి... పసుపు జెండాలు, ఫ్లెక్సీలు, పార్టీ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలి. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపేలా మహానాడు నిర్వహించాలని అచ్చెన్నాయుడు సూచించారు.మహానాడులో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం, సాంకేతిక అభివృద్ధి, దేశ ప్రగతి వంటి కీలక అంశాలపై చర్చలు జరుగుతాయని తెలిపారు. మహానాడులో ప్రవేశపెట్టే 19 కీలక తీర్మానాలకు పార్టీ పొలిట్‌బ్యూరో ఇప్పటికే ఆమోదం తెలిపిందన్నారు.ప్రతి వక్త తనకు కేటాయించిన అంశంపై స్పష్టంగా, సంక్షిప్తంగా మాట్లాడాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా ఈ మహానాడు నిలవబోతుందని పేర్కొన్నారు.నియోజకవర్గ స్థాయిలో క్లస్టర్ల వారీగా సమన్వయం పెంచుకొని, ప్రతి కార్యకర్త బాధ్యతగా పని చేసి మహానాడును చారిత్రాత్మక విజయంగా నిలపాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

## భైరవవాక క్లీన్ స్వీప్ లో పాల్గొన్న గంటా, నాగబాబు

**ఒకటి తరువాయి** **సింహాచలం , మే 23 ( మనం న్యూస్ ) :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే దిశగా ప్రజలను చైతన్యం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సింహాచలం సమీపంలోని భైరవవాక ఆలయ పరిసరాల్లో క్లీన్ స్వీప్ స్వచ్ఛత కార్యక్రమంలో ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు తో కలిసి శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం ఎంత ప్రమాదకరమో పాఠశాల దశ నుంచే విద్యార్థులందరికీ తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వెయిటేజీ మార్కులిస్తే మరింత చైతన్యం తీసుకురావడానికి అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. క్లీన్ స్వీప్ ను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి రోజు వేలాది మంది భక్తులు భైరవవాక ఆలయ దర్శనానికి వస్తున్న నేపథ్యంలో వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరముందని నాగబాబు పేర్కొన్నారు. అటవీ శాఖ నిబంధనల కారణంగా ఆలయ పరిసరాల్లో ఎలాంటి పనులు చేసే అవకాశం లేదని గంటా తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని నాగబాబు చెప్పారు. ప్లాస్టిక్ సంచుల స్థానంలో గుడ్డ సంచులు వాడాలన్నారు. పారిశుధ్య కార్మికులతో కలిసి చీపుర్లతో ఆలయ పరిసరాల్లో ఉన్న చెత్తను గంటా, నాగబాబులు శుభ్రం చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, పంచకర్ల సందీప్, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, శాఖారి శ్రీనివాస్, పంచదార్ల శ్రీనివాస్, చెట్టుపల్లి గోపీ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కసిరెడ్డి దామోదరరావు, కృష్ణయ్య, లొడగల వెంకట్రావు పాల్గొన్నారు.

## విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఘోరం!

**ఒకటి తరువాయి** కొంతమంది ధనార్జన ధ్యేయంగా వైద్య వృత్తిని ఎన్నుకొని జలగల్ల రక్తం పిండుతూ, తోడేల్లుల మారుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. తాజాగా విజయనగరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘోరం చూస్తే ప్రైవేట్ ఆస్పత్రులే నయం అని అనిపించక తప్పదు. ఒక పేద కుటుంబీకులు ఆర్థో పెడిక్ విభాగానికి వైద్యం కోసం వెళ్తే ఆర్థోపెడిక్ హెచ్ ఓ డి ఏమాత్రం కనికరం లేకుండా రాక్షసునిలా మారి ఆ పేద కుటుంబీకులను అప్పుల పాలు చేసినట్లు తెలుస్తోంది. తన కాలుకు రాడ్ వేయవలసి ఉండగా ప్రభుత్వ రాడ్లు నాణ్యతగా ఉండవు" అని నమ్మించిన ఆర్థోపెడిక్ హెచ్ఓడీ, తాను సూచించిన షాపుకు పంపి రూ. 30,000 ఖరీదైన రాడ్లను బయట కొనేలా ఒత్తిడి తీసుకువచ్చారు. అదే కాకుండా వారికి కావలసిన మందులను సైతం ఆసుపత్రిలో నాణ్యత గలవి ఉండవని మరో మూడు వేల రూపాయలు విలువగల మందులను సైతం తాను సూచించిన షాపు నుండి తెప్పించారు. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ వైద్య కేంద్రంలో మందులు పరికరాలు నాణ్యత లేకుండా ఉంటాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం నాణ్యత గలవి సరఫరా చేసిన వైద్యులు కమిషన్లకు కక్కుర్తి పడి పేద రోగులను అప్పుల పాలు చేయించి రోడ్లపై పడేలా చేస్తున్నారన్నడానికి నిదర్శనాలు ఎన్నో. దీనిపై ప్రభుత్వం స్పందించి ఏ విధంగా చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## మున్సిపల్ మంత్రిని కలిసిన విష్ణు కుమార్ రాజు

**ఒకటి తరువాయి** నిధులు మంజూరు చేసి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మంత్రిని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నారాయణ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం ఉన్న వార్డుల సంఖ్యను 150 వరకు పెంచాలని కూడా ఎమ్మెల్యే మంత్రిని కోరారు. నగర విస్తరణ, జనాభా పెరుగుదల దృష్ట్యా వార్డుల పెంపు అవసరమని వివరించారు.

# ఉపాధికి చెదలు...

**ఒకటి తరువాయి**





**అనకాపల్లి /చీడికాడ , మే 23 ( మనం న్యూస్ ) :** పొట్టకూటి కోసం వలసలు వెళుతున్న పేద మధ్యతరగతి కుటుంబీకులకు ఉపాధి కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం కు చెదలు పడుతున్నాయనక తప్పదు. నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలను వినియోగిస్తూ పనులు ముగిస్తున్నారని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. వాస్తవంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు జీవన భద్రతను కల్పించడం. పని కోరిన ప్రతి ఒక్కరికీ ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల పాటు నైపుణ్యం లేని శారీరక పనిని కల్పించడం, తద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసింది.గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వయోజనులకు, ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల వేతన ఉపాధిని చట్టబద్ధంగా కల్పించడం. వ్యవసాయ పనులు లేని వర్షాకాలం లేదా ఇతర సమయాల్లో గ్రామీణ పేదలకు స్థానికంగా ఉపాధి లభించేలా చూసి, వారిని వలసల బారి నుంచి రక్షించడం.గ్రామాల్లో భూమి అభివృద్ధి, నీటి సంరక్షణ, చెరువుల పూడికతీత, రోడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతులను కల్పించడం ద్వారా గ్రామీణాభివృద్ధికి బాటలు వేయడం. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల నుంచి పేదరికాన్ని నిర్మూలించడం. గ్రామ పంచాయతీల ద్వారా ప్రణాళికలు రూపొందించడం, పారదర్శకతను పెంచడం మరియు పంచాయతీ రాజ్ సంస్థలను బలోపేతం చేయడంకోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2006 ఫిబ్రవరి 2న అధికారికంగా ప్రారంభమైంది. భారత పార్లమెంటు దీనిని 2005 ఆగస్టులో ఆమోదించింది. 2006, ఫిబ్రవరి 2.మొదటి దశ: దేశంలో అత్యంత వెనుకబడిన 200 జిల్లాల్లో ఈ పథకం మొదటిగా అమలులోకి వచ్చింది. 2008 ఏప్రిల్ 1 నాటికి ఇది భారతదేశంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించబడింది. మొదట దీనిని 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' అని పిలిచేవారు. అక్టోబర్ 2, 2009న దీని పేరును 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' గా మార్చారు. మరలా వికసిక్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్(గ్రామీణ్) గా పేరు మార్చి డిసెంబర్ 2025 న లోకసభలో బిల్లును ప్రవేశపెట్టారు. దీని ద్వారా 100 రోజుల నుండి 105 రోజుల వరకు పని దినాలు పెంచడమే కాకుండా కేంద్రం 60 శాతం రాష్ట్రం 40% నిధులు భరించేలా కొత్త నిబంధనలు వచ్చాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, మత్స్యకారులకు ఉచితంగా చేపల చెరువులు లేదా కొలనులను ప్రభుత్వం నిర్మిస్తోంది. కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు, లబ్ధిదారులకు స్థిరమైన ఆదాయాన్ని అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం.ఉపాధి హామీలో చేపల చెరువులు అర్హులైన సన్నకారు రైతులు మరియు మత్స్యకారుల స్థలంలో ప్రభుత్వం ఉచితంగా చెరువులు తవ్విస్తుంది. దీనికి అయ్యే మొత్తం ఖర్చును ఉపాధి హామీ నిధుల నుంచే భరిస్తారు.ఒక్కో చేపల కొలను నిర్మాణానికి వేలాది పనిదినాలు కల్పించి, స్థానిక కూలీలకు ఉపాధి కల్పిస్తారు. భూమి విస్తీర్ణాన్ని బట్టి సుమారు 2.5 లక్షల నుంచి 10 లక్షల వరకు నిధులు మంజూరవుతాయి. సాధారణంగా 20 మీటర్ల పొడవు, 15 మీటర్ల వెడల్పు మరియు 2 మీటర్ల లోతుతో ఈ కొలనులను నిర్మిస్తారు. ఉపాధి హామీ పథకం ప్రధాన ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లోని శ్రామికులకు ఉపాధి కల్పించడమే కాబట్టి, కూలీలకు బదులుగా యంత్రాలను ఉపయోగించడం చట్టవిరుద్ధం. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో పరిమితంగా యంత్రాలను వాడటానికి ప్రభుత్వం అనుమతిస్తుంది.సాధారణ పనుల్లో యంత్రాల వినియోగం నిషేధం: కూలీలతో చేయదగిన పనులైన మట్టి తవ్వకం, కాలువలు పూడిక తీయడం, రోడ్ల నిర్మాణం వంటి వాటిలో యంత్రాలను (జేసీబీలు, ఎక్స్కవేటర్లు) వాడకూడదు. కూలీల శ్రమకు మించిన పనులు, ఉదాహరణకు పెద్ద బండరాళ్లు పగలగొట్టడం, భారీ కాంక్రీట్ నిర్మాణాలు, లేదా రోడ్లపై భారీ రోలర్లను ఉపయోగించవలసి వచ్చినప్పుడు యంత్రాలను వాడవచ్చు.నిష్పత్తి: కూలీలకు చెల్లించే వేతనాలు, యంత్రాల నిర్వహణకు అయ్యే ఖర్చుల మధ్య నిష్పత్తి (60:40) నిబంధన పాటించాలి. అంటే పనుల్లో కనీసం 60% ఖర్చు కూలీల వేతనాలకే వెచ్చించాలి.ఈ పథకంలో అవినీతిని అరికట్టడానికి మరియు పారదర్శకతను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. పనుల పర్యవేక్షణ, హాజరు నమోదు కోసం ఇస్రో మరియు ఫేషియల్ అథెంటికేషన్ (ఫేస్ యాప్) వంటి సాంకేతికతలను తప్పనిసరి చేసింది. అయినప్పటికీ పర్యవేక్షణ లోపంతో క్షేత్రస్థాయి సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారనే అభిప్రాయాలు ఆరోపణలు లేకపోలేదు. చీడికాడ మండలంలోని సిరిసం పంచాయితీ లో ఓ రైతు చేపల చెరువు తీయించుకునేందుకు దరఖాస్తు చేయడంతో అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మనుషులచే కొన్ని రోజులు పనులు చేయించి నిలిపివేసి అనంతరం జెసిబి పెట్టి చెరువును తయారు చేస్తున్న సంఘటన విలేకరుల దృష్టిలో పడింది. వాస్తవంగా జెసిబి పెట్టి పనులు చేయరాదనే నిర్దిష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ. జెసిబి పెట్టి పనులు చేయడం సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే కాకుండా మండలంలోని తురువోలు గ్రామంలో ఓ రైతుకు చెందిన సుమారు రెండున్నర ఎకరాల భూమిలో చెరువును తీయించినప్పుడు కూడా ప్రారంభంలో మనుషులచే పనులు చేయించి అనంతరం రెండు జెసిబి లు ఎక్స్వేటర్ పెట్టి చెరువు తయారు చేశారని ఆ గ్రామస్తులు బహిరంగంగా చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలు పెట్టి పనులు చేస్తున్న సంబంధిత అధికారులు మీన మీసాలు లెక్కించడంలో పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఉపాధి హామీలో జరుగుతున్న అవకతవకలను విలేకరులు వార్తా కథనాలు రాస్తే సంబంధిత ఉపాధి హామీ సహాయ అధికారులు జిల్లా అధికారులకు విలేకరుల మీద అవాకులు చవాకులు చెప్పి వారు అలానే రాస్తారు డబ్బులు ఇస్తే రాయరు అని బురద జల్లుతున్న సంఘటనలు లేకపోలేదు.

మిగతా కథనం రేపటి సంచికలో



# 62వ వార్డులో ఘనంగా 'మళ్ళ' జన్మదిన వేడుకలు

**విశాఖ , మే 23 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ 62 వార్డు పరిధి గుడివాడ అప్పన్న కాలనీ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద శనివారం మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయ కర్త డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో తాజా మాజీ కార్పొరేటర్ బల్ల లక్షణరావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షులు భీశెట్టి గణేష్, నియోజకవర్గం క్రిష్టియన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్ చింతా ప్రభాకర్, ఇతర వైకాపా నాయకులు రావాడ అప్పారావు, బాబూరావు, అనంతలక్ష్మి, సూర్యనారాయణ, కామేశ్వరరావు, నక్కా సూర్యనారాయణ, గణపతి, కుమార్, గలగళ్ళ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

**వై. ఎస్.ఆర్.సి.పి. రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్**





విశాఖ జీవీఎంసీ ఈ రోజు మాజీ శాసనసభ్యులు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా 89 వ వార్డ్ వై. ఎస్.ఆర్.సి.పి. రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో పార్టీ క్యాంప్ కార్యాలయం నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. అలాగే వాసుపల్లి సత్యవతి అని వృధా మహిళా కి బోదా కాలు అనారోగ్యం కారణంగా నిత్యావసరా సరుకుల అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ యూత్ ప్రెసి డెంట్ కాళ్ళ మురళి,ఉమ,విజయ్,గౌరీ సాయిరాం ,తులసి, అప్పారావు, శంకర్ రావు, రాకేష్,హరి,జగదీష్ తదితరులు పాల్గొన్నారు

**60వ వార్డు నరేష్ ఆధ్వర్యంలో మల్ల విజయప్రసాద్ జన్మదిన వేడుకలు**


ఈరోజు 60 వార్డు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మల్ల విజయప్రసాద్ జన్మదిన వేడుకలు 60వ వార్డు నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి దీనికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు కలిదిండి బద్రీనాథ్ 60 వార్డు ఇన్చార్జ్ కన్నబాబు 62వ వార్డు ఎక్స్ కార్పొరేటర్ బల్ల లక్ష్మణ్ 58వ వార్డు ఇన్చార్జ్ పిలా అనంత్ 62వ ప్రెసిడెంట్ గణేష్ 60 వార్డు ముఖ్య నాయకులు హనుమంతరావు ,సూర్యారావు కనకరాజు కామాక్షి సుందరావు బుజ్జి వాసు భాస్కరరావు మనోహర్ భీంజి కోలా శివ వియ్యపు కుమార్ స్పందన బాబురావు వాడ్రా సత్తిబాబు గారు యమ్మల సురేష్ రామకృష్ణ రవి భార్గవ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

**90 వ వార్డ్ అధ్యక్షులు చుక్క ప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో మల్ల విజయప్రసాద్ జన్మదిన వేడుకలు**

మాజీ శాసనసభ్యులు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా 90 వ వార్డ్ అధ్యక్షులు చుక్క ప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ క్యాంప్ కార్యాలయం నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోర అప్పలరెడ్డి, సమెట్ల రామకృష్ణ, చుక్క పైడిరాజు రెడ్డి, అప్పారావు, గౌరీ శంకర్, హరిబాబు, మణికంఠ, రమేష్, శ్రీను, కమోజు లక్ష్మి, నంబాల లక్ష్మీ, అనూష, వాసా శ్యామల, నాని బాబు , ఖాదర్ వల్లి తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ స్థలాల్లో
# అక్రమ నిర్మాణాలు..!!
## పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం





**ఆనందపురం , మే 23 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం రామవరం పంచాయతీ గంగసాని అగ్రహారంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన రెవెన్యూ అధికారే అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నా రంటూ గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తు న్నారు. గ్రామంలోని సర్వే నంబర్-1 పరిధిలో ఉన్న కొండ పోరంబోకు ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతు న్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కొంతమంది అక్రమా ర్కులకు సహకరిస్తూ ప్రభుత్వ స్థలాల ను కాసుల కోసం ధారాదత్తం చేస్తున్నా రనే విమర్శలు వినిపిస్తు న్నాయి. వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న వరహాలు, ఉద్యోగంలో చేరిన తొలి రోజుల్లో ప్రభుత్వ భూమిపై ఉన్న అక్రమ నిర్మాణాన్ని తొలగించినప్పటికీ, అదే ప్రాంతంలో ఏడాది వ్యవధిలో భారీ భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో అధికారుల వ్యవహార శైలిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములు ఆక్ర మణకు గురికాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్ తరాలకు ప్రభుత్వ స్థలాలు పరిరక్షించాలంటే ఆక్రమణలపై కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతుల కష్టాలు తీరేది ఎప్పుడు ?
## గవరవరం - కాశీపురం ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం అసంపూర్తి

**దేవరాపల్లి , మే 23 ( మనం న్యూస్ ) :** గత ప్రభుత్వ హయాంలో మంజూరైన గవరవరం నుండి కాశీపురం వరకు ఆర్ అండ్ బి రోడ్డు పనులు నేటికీ పూర్తి కాకపో వడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డుపై ఆధారపడిన మామిడిపల్లి, తారువ, నందిపల్లి గ్రామాల రైతులకు పండించిన కూరగాయలను మార్కెట్‌కు తరలించడం నరకప్రాయంగా మారింది.దేవరాపల్లి మండల కేంద్రంలో ఉన్న రైతు బజార్‌కు ఈ గ్రామాల నుంచి రోజూ పెద్ద ఎత్తున కూరగాయలు వస్తుంటాయి. అయితే గవరవరం-కాశీపురం రోడ్డు అసంపూర్తిగా ఉండటంతో, గుంతల మయమైన మార్గంలో సొంత వాహనాలు, ఆటోల్లో కూరగాయలు తీసుకు రావడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వర్షా కాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. బురదమయమైన రోడ్డులో వాహనాలు చిక్కుకుపోవడం, కూరగాయలు దెబ్బ తినడం సర్వసాధారణమైంది."రోడ్డు సరిగా లేకపోవడంతో రవాణా ఖర్చు రెట్టింపు అవుతోంది. ఆటో వాళ్లు ఈ రూట్‌లో రావడానికి ఇష్టపడటం లేదు. ఒకవేళ వచ్చినా అధిక



చార్జీ వసూలు చేస్తున్నారు. కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోగా, రోడ్డు వల్ల వచ్చే నష్టం అదనం" అని మామిడిపల్లి రైతు శ్రీనివాస్ వాపో యాడు .తారువ గ్రామానికి చెందిన రైతు సూరిబాబు మాట్లాడుతూ, "కూరగాయలు తాజాగా మార్కెట్‌కు చేరకపోతే ధర పడిపోతుంది. గుంతల్లో కుదుపులకు టమాటా, వంకాయ లాంటివి నలిగిపోతున్నాయి. దీంతో వ్యాపారులు కొనడానికి ముందుకు రావడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఈ రోడ్డుకు నిధులు మంజూరై, పనులు కూడా ప్రారంభమయ్యాయి. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఎన్నికలు వచ్చి ప్రభుత్వాలు మారినా ఈ రోడ్డు కష్టాలు మాత్రం తీరలేదు. కొత్త ప్రభుత్వం అయినా ఈ సమస్యపై దృష్టి సారించి, యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.మామిడిపల్లి, తారువ, నందిపల్లి గ్రామాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల రైతులకు దేవరాపల్లి మార్కెట్ ప్రధాన ఆధారం. ఈ రోడ్డు పూర్తయితే రవాణా సమయం, ఖర్చు తగ్గడంతో పాటు పంట నష్టం కూడా నివారించవచ్చు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేసి రైతులకు ఊరట కలిగించాలని స్థానిక రైతు కోరుచున్నారు .లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని రైతులు హెచ్చరిస్తున్నారు. రోడ్డు వేస్తామని హామీలు ఇవ్వడమే తప్ప అమలుకు నోచుకోని పరిస్థితి మారాలని, రైతు కష్టాన్ని ప్రభుత్వం గుర్తించాలని వారు వేడుకుంటున్నారు.

## అంతర్ల వద్ద పోలీసుల విస్తృత వాహన తనిఖీలు

### హెల్మెట్ లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు



**చింతపల్లి , మే 23 ( మనం న్యూస్ ) :** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు చింతపల్లి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మండలంలోని అంతర్ల ప్రాంతంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో ద్విచక్ర వాహనదారుల పత్రాలను పరిశీలించడంతో పాటు హెల్మెట్ ధరించని వారిపై మోటార్ వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని పోలీసులు అవగాహన కల్పించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల కోసం ప్రత్యేక యంత్రంతో పలువురు వాహనదారులను పరీక్షించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు సిఐ తెలిపారు. పండుగల సమయంలో ప్రమాదాలు జరగకుండా పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని సిఐ వినోద్ బాబు సూచించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంలో 157 మందికి కంటి పరీక్షలు



**భీమునిపట్నం , మే 23 ( మనం న్యూస్ ) :** భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్, సన్ స్కూల్ మరియు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో విశాఖపట్నం వారిచే స్థానిక సన్ స్కూల్ నందు శనివారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో సుమారు 157 మంది కంటి పరీక్షలు చేయించుకొనగా వీరిలో 37 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగినది. అదేవిధంగా కళ్ళజోడు అవసరం అయిన 24 మంది పేద వృద్ధులకు త్వరలో ఉచిత కళ్ళజోడు ఇవ్వడం జరుగుతుందని భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి సిబ్బందితో పాటు డాక్టర్ రమీజ్ క్యాంప్ కో ఆర్డినేటర్ పైడిరాజు, బిఎన్ డబ్ల్యూ సభ్యులు ముసునూరి సూర్య శ్రీనివాస్, బసవ కృష్ణమూర్తి, వెంపాడ శ్రీనివాసరెడ్డి, వాండ్రాసి సతీష్, కైతపల్లి భరద్వాజ్, కైతపల్లి లీలా రాజు, శివ దళాయి, పి.అరుణ్ కుమార్ పాల్గొన్నారు. లక్ష్మీ లావణ్య సౌజన్యం లో బ్లిస్ క్యాటరింగ్ వారు మరియు సన్ స్కూల్ ఉపాధ్యాయులు తమ పూర్తి సహాయ సహకారాలు అందించారు.

# లమ్మసింగి పాత వీధిలో తీవ్ర త్రాగునీటి సంక్షోభం

### రాకాసమ్మ జాతర ముందు అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం



**చింతపల్లి , మే 23 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లమ్మసింగి గ్రామంలోని పాత వీధి ప్రజలు గత రెండేళ్లుగా తీవ్రమైన త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ హెచ్ 516 ఇ రహదారి విస్తరణ పనుల సమయంలో కొరుబయలు ప్రాంతం నుంచి గ్రామానికి సరఫరా అవుతున్న తాగునీటి పైపులను పూర్తిగా తొలగించినప్పటికీ, ఇప్పటివరకు వాటిని పునరుద్ధరించేందుకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. అంతేకాకుండా, చెరువులవేనం కొండ ప్రాంతం నుంచి గతంలో అందుతున్న నీటి సరఫరా కూడా పూర్తిగా నిలిచిపోయిందని వారు తెలిపారు.తాము కొత్తగా నీటి సదుపాయాలు కోరడం లేదని, గతంలో ఉన్న పైప్‌లైన్లనే తిరిగి ఏర్పాటు చేయాలని మాత్రమే కోరుతున్నామని గ్రామ ప్రజలు స్పష్టం చేస్తున్నారు. గ్రామస్థాయి నాయకులు, మండల అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్యను పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. దాదాపు ఎనిమిది నెలల క్రితమే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం కనిపించలేదని గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ నెల 31వ తేదీ నుంచి మూడు రోజుల పాటు గ్రామ దేవత రాకాసమ్మ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల నుంచి బంధువులు, భక్తులు గ్రామానికి రానున్న తరుణంలో త్రాగునీటి కొరత తీవ్ర స్థాయికి చేరుకునే ప్రమాదం ఉందని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు. జాతర సమయం దగ్గరపడుతున్నా అధికారులు స్పందించకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి పాత పైప్‌లైన్లను పునరుద్ధరించి గ్రామానికి తక్షణం తాగునీటి సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# అయోమయంగా జీవీఎంసీ వార్డుల విభజన..!!

## సిటీ ప్లానర్ కు నివేదిక



**ఆనందపురం , మే 23 ( మనం న్యూస్ ) :** జివిఎంసీ పరిధిలో చేపట్టిన వార్డుల పునర్విభజనలో అనేక అసంబద్ధతలు ఉన్నాయని చంద్రంపాలెం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొత్తగా ఏర్పాటు చేయనున్న 8వ వార్డు విభజన పూర్తిగా అస్తవ్యస్తంగా ఉందని వారు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన స్మశాన వాటికను గ్రామ పరిధి నుంచి వేరు చేసి మరో వార్డులో చేర్చడం ప్రజలకు తీవ్ర అసౌకర్యాలను కలిగించే అంశమని గ్రామస్తులు అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో శనివారం గ్రామస్త ప్రతినిధులు జివిఎంసీ చీఫ్ సిటీ ప్లానర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. చంద్రంపాలెం గ్రామం మరియు గ్రామానికి చెందిన స్మశాన వాటికను ఒకే వార్డులో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. ప్రజల భావోద్వేగాలకు, గ్రామ పరిపాలనా సౌలభ్యానికి అనుగుణంగా వార్డుల విభజన ఉండాలని వారు కోరారు. స్మశాన వాటిక గ్రామానికి ఎంతోకాలంగా అనుబంధంగా ఉందని, దానిని వేరు చేయడం వల్ల భవిష్యత్తులో పరిపాలనా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని జివిఎంసీ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లా చంద్రశేఖర్, పిల్లా శ్రీనివాసరావు, జగుపిల్లి నాని, పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిల్లా రాము, పిల్లా సూరిబాబు, పిల్లా వెంకటరమణ, పిల్లా మోహన్ శివకృష్ణ, పోతిన పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పారాక్వాట్ కలుపు మందు బ్యాన్..అమ్మితే కఠిన చర్యలు : ఎంఏఓ కాంతమ్మ హెచ్చరిక



**దేవరాపల్లి , మే 23 ( మనం న్యూస్ ) :**ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తున్న పారాక్వాట్ డైక్లోరైడ్ 24% ఎస్ఎల్ కలుపు సంహారిణిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 60 రోజుల పాటు నిషేధం విధించింది. ఈ విషపూరిత మందు వాడకంపై వస్తున్న ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి ఎల్వై కాంతమ్మ వెల్లడించారు. 1968 నాటి పురుగుమందుల చట్టంలోని సెక్షన్ 27 ప్రకారం పారాక్వాట్ డైక్లోరైడ్ అమ్మకం, పంపిణీ, వాడకాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ ఆదేశాల మేరకు దేవరాపల్లి మండలంలోని అన్ని పురుగుమందుల షాపులను ఎం ఏ ఓ కాంతమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపుల యజమానులు పారాక్వాట్ డైక్లోరైడ్ మందును తెప్పించడం, తయారు చేయడం, కొనడం, అమ్మడం వంటివి చేయరాదని ఆమె స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎన్.జి. నగరంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమం



**దేవరాపల్లి , మే 23 ( మనం న్యూస్ ) :** ప్రతి శనివారం నిర్వహించే 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఓడీఎఫ్ విలేజ్‌గా గుర్తింపు పొందిన ఎన్.జి. నగరం గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్, డీడీఓ మంజుల వాణి పాల్గొన్నారు. గ్రామంలో సానిటేషన్ పరిస్థితి, సంపద కేంద్రం పనితీరు, ఉపాధి హామీ పనులు జరుగుతున్న తీరును ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంటికీ మంచినీరు సరఫరా అవుతోందా లేదా అని స్వయంగా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీడీఓ మంజుల వాణి మాట్లాడుతూ, "హరిత రాయబారులు ప్రతిరోజూ వచ్చేటప్పుడు తడి చెత్త, పొడి చెత్తను తప్పనిసరిగా వేరుచేసి అందించాలి. ఇది మనందరి బాధ్యత. ఓడీఎఫ్ విలేజ్‌గా ఉన్న మన గ్రామంలో బహిరంగ మలవిసర్జన ఎవరూ చేయకూడదు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం" అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పరిపాలన అధికారి డి.వి. లక్ష్మీనారాయణ, జీవిఎస్‌డబ్ల్యు అలివేణమ్మ, ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి ఎం. స్వాతి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ వి.పి.వి. త్రినాథ్, హౌసింగ్ ఏఈ గోవిందు, ఎన్ఆర్ఈజీఎస్ టీఏ సత్యనారాయణ, అగ్రికల్చర్ ఏఈ కిరణ్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

**- బక్రీద్ సందర్భంగా జి.మాడుగుల పోలీసుల ప్రత్యేక నిఘా**

**- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సీఐ లక్ష్మణరావు**



**జి.మాడుగుల , మే 23 ( మనం న్యూస్ ) :** బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమ పశువుల రవాణా, జంతువులపై క్రూరత్వం చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు జి.మాడుగుల పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు జి.మాడుగుల సీఐ లక్ష్మణరావు తెలిపారు. గౌరవ హైకోర్టు, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చెక్‌పోస్టులు, ప్రధాన రహదారులు, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పశువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు, నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ పశువుల రవాణా, జంతువులపై క్రూరత్వం లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సీఐ కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించడంలో పత్రికా మిత్రులు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని సీఐ లక్ష్మణరావు కోరారు.

# 19వ జాతీయ రోజ్‌గార్ మేళా..!!

## యువతకు నియామక పత్రాలు పంపిణీ



**ఆనందపురం , మే 23 ( మనం న్యూస్ ) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 19వ జాతీయ రోజ్‌గార్ మేళా సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 51,000 మందికి పైగా నూతనంగా ఎంపికైన యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. దేశంలోని 47 కేంద్రాలలో ఒకేసారి నిర్వహించిన ఈ కార్యక్రమం ఉపాధి కల్పన, యువశక్తి సాధికారత మరియు దేశ నిర్మాణం పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబించింది.

ఈ సందర్భంగా నూతన నియామకులను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ "నాగరిక దేవో భవ" అనే మంత్రాన్ని ప్రస్తావిస్తూ, ప్రజాసేవకుల ప్రధాన ధ్యేయం "నాగరిక కళ్యాణం" కావాలని పేర్కొన్నారు. వికసిత భారత్ – 2047 లక్ష్య సాధనలో యువత తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని రైల్వే శాఖ ఆధ్వర్యంలో ఐఐఎం విశాఖపట్నంలో ఆనందపురం మండలం గంభీరం వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి వాల్తేరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లలిత్ బోహ్రా అధ్యక్షత వహించారు. ఐఐఎం విశాఖపట్నం డైరెక్టర్ ఎం. చంద్రశేఖర్, డైరెక్టర్ (పీ అండ్ ఎల్) ఎస్.ఎస్. శ్రీనివాసరావు తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైల్వే శాఖ, విద్యా శాఖ, తపాలా శాఖ, భారత నౌకాదళం, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) తదితర కేంద్ర ప్రభుత్వ శాఖలు మరియు మంత్రిత్వ శాఖల్లో నియామకాలు పొందిన 190 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. నూతన నియామకులను అభినందించిన లలిత్ బోహ్రా, విధుల నిర్వహణలో నిజాయితీ, వృత్తి నైపుణ్యం మరియు ప్రజాసేవా భావాన్ని పాటించాలని సూచించారు. కృషి, అంకితభావం మరియు నైతిక విలువలతో సంస్థల్లో గౌరవాన్ని సంపాదించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని కోరారు.

ఈ 190 మంది అభ్యర్థులు రైల్వే మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ, ఉన్నత విద్యా శాఖ తదితర విభాగాల్లో సేవలు అందించనున్నారు. రోజ్‌గార్ మేళా కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలలో ఒకటి. ఉపాధి కల్పనను వేగవంతం చేయడం, యువతకు అర్థవంతమైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం దీని ప్రధాన లక్ష్యం. ఇప్పటివరకు నిర్వహించిన 19 రోజ్‌గార్ మేళాల ద్వారా సుమారు 12 లక్షల నియామక పత్రాలు పంపిణీ చేయబడినట్లు అధికారులు తెలిపారు.

# ప్రాణం పోసిన కేజీహెచ్ వైద్యులు

## విసమ పరిస్థితుల్లో చేరిన రోగి. సకాలంలో వైద్యం..కోలుకున్న బాధితుడు

**విశాఖపట్నం , మే 23 ( మనం న్యూస్ ) :** విశాఖ కింగ్ జార్జ్ హాస్పిటల్ వైద్య సిబ్బంది కృషితో ఓ రోగి ప్రాణాపాయం నుండి కోలుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కర్రి నరసింహులు, (27) కోనాడ గ్రామం, విజయనగరం జిల్లా వాస్తవ్యులు తీవ్ర స్థాయి డెంగ్యూ హీమరాజిక్ షాక్ తో పాటు మలేరియా వ్యాధి తో అత్యంత విషమ స్థితిలో జనరల్ మెడిసిన్ విభాగం, యూనిట్-5, నందు కింగ్ జార్జి ఆసుపత్రి లో 2026 మే15న జాయిన్ అయ్యారు. రోగి తీవ్రమైన జ్వరం, ప్లేట్ లెట్స్ తీవ్రంగా తగ్గిపోవటం, రక్తస్రావం లక్షణాలు, రక్తపోటు, ప్రమాదకర స్థాయికి పడిపోవటం వంటి లక్షణాలతో కె.జి.హెచ్. నందు అడ్మిట్ అయ్యారు. పేషెంట్ కు వివిధ రకముల పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో తీవ్రమైన డెంగ్యూ హిమారాజిక్ ఫీవర్ తో పాలు మలేరియా ఇన్ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది.కె.జి.హెచ్. జనరల్ మెడిసిన్ విభాగం, ప్రొఫసర్ డా. కె. శ్రీదేవి అధ్వర్యంలో వైద్య బృందం వెంటనే అత్యవసర చికిత్స ప్రారంభించి, ఐ.సి.యూ పర్యవేక్షణలో ద్రవ చికిత్స, రక్త భాగాల మార్పిడి, యాంటీ మలేరియా మందులు, నిరంతర వైద్య పర్యవేక్షణ అందించింది. సమయానికి సరియైన చికిత్స అందించడంతో పేషెంట్ క్రమంగా కోలుకుని ఆరోగ్యం గా ఉండటం తో శనివారం డిశ్చార్జ్ చేశారు.ఈ క్లిష్టమైన కేసును విజయవంతముగా నిర్వహించడం ద్వారా ఆసుపత్రి లో ఉన్న ఆధునిక వైద్య సదుపాయములు మరియు వైద్య బృందం నైపుణ్యం మరోసారి రుజువయింది.ప్రజలు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం లేదా రక్తస్రావ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని జనరల్ మెడిసిన్ ప్రొపెసర్ డా.కె.శ్రీదేవి తెలిపారు. "ఈ సందర్భంగా కె.జి.హె.చ్. సూపరింటెండెంట్ డా.ఐ. వాణి, జనరల్ మెడిసిన్ యూనిట్-5 ప్రొపెసర్ డా.కె.శ్రీదేవి అసిస్టెంట్ ప్రొపెసర్లు డా.వి.వి. శ్రావణ్, డా.ఆర్. రజిత డా.డి. సునీత లను మరియు ఇతర సిబ్బందిని అభినందించారు

## వెస్ట్ జోన్‌లో జూన్ 10న బహిరంగ వేలం నిర్వహణ

**- జివిఎంసి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ బి.హేమావతి**



**విశాఖపట్నం , మే 23 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ వెస్ట్ జోన్ పరిధిలోని ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు జూన్ 10వ తేదీన ఉదయం 11 గంటలకు వెస్ట్ జోన్ జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ హైమావతి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. వెస్ట్ జోన్ వార్డు నెం.60 లో గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 12,16,17,23,24,25,26,33,46,47,53 మరియు 57, వార్డు నెం.59 ములగాడ షాపింగ్ కాంప్లెక్సు లో దుకాణము నెం.03, వార్డు నెం.60 ప్రకాష్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.05 మరియు వార్డు నెం.60 గుల్లల పాలెం హాకర్ జోన్ షాప్ లో బ్లాక్-ఎ లో 8,14,18 ఌ 19 మరియు బ్లాక్-బి లో 21 ,22,23, 24, 25, 26, 27, 28, 29 ,30 ,31 ,32,33,34,35,36,37,38 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు మార్కెట్లలో గుల్లలపాలెం దుకాణము రోడ్ పక్కన మార్కెట్లకు (హాకర్ మండలం) లకు ఒక సంవత్సరం కాల పరిమితికి తేది 10-06-2026 ఉ.గం. 11 లకు వేలం పాట జరుగునని వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరాల కొరకు వెస్ట్ జోన్ కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించవచ్చునని జోనల్ కమిషనర్ తెలియజేశారు..

# సింహాచలంలో భక్తుల పోటెత్తిన జనప్రవాహం

**- భారీ ఎండల్లోనూ అప్పన్న సేవలో తరించిన భక్తజనం : ఈఓ జె. వెంకట్రావు**

**సింహాచలం , మే 23 ( మనం న్యూస్ ) :** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్యక్షేత్రం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. శనివారం సెలవు దినం కావడంతో స్వామివారి దర్శనార్థం కొండపైకి భక్తజనం పోటెత్తారు. విపరీతమైన ఎండలను సైతం లెక్కచేయకుండా వేలాది మంది భక్తులు అప్పన్న స్వామిని దర్శించుకుని తరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ జల్లేపల్లి వెంకట్రావు స్వయంగా రంగంలోకి దిగి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ భక్తులకు 'అన్నీ తానై' సౌకర్యాలను సమకూర్చారు.?భక్తుల చిరకాల కోరిక మేరకు శనివారం అంతరాలయంలో పునఃప్రారంభమైన అత్యంత మహిమాన్విత 'స్వర్ణపుష్పార్చన' విశిష్ట సేవకు భక్తుల నుంచి ?తొలిరోజే 'స్వర్ణపుష్పార్చన'కు అద్భుతఅపూర్వ స్పందన లభించిందని ఈఓ శ్రీ జల్లేపల్లి వెంకట్రావు తెలిపారు. తొలిరోజే 28 జంటలు "స్వర్ణపుష్పార్చన"లో పాల్గొన్నారు. భక్తులు స్వయంగా స్వర్ణ పుష్పాలను స్పృశిస్తూ, గర్భాలయం భోగ మండపంలో స్వామివారి పాదాల చెంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకుని అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలని ఈఓ వివరించారు.?శనివారం ఉదయం నుంచే భక్తుల తాకిడి పెరగడంతో ఆలయంలో భక్తుల దర్శనములు త్వరితగతిన పూర్తయ్యే విధంగా ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి, పిల్లా శ్రీనివాసరావు ,పర్యవేక్షణ అధికారి కె వెంకటేశ్వరావు, ఆలయ సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు.కేశఖండన శాల వద్ద ఒక్కసారిగా రద్దీ ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఈఓ జల్లేపల్లి వెంకట్రావు తక్షణమే కేశఖండన శాల వద్దకు చేరుకున్నారు. భక్తులకు ఎక్కడా, ఎటువంటి అసౌకర్యం కలగకుండా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎండ తీవ్రత దృష్ట్యా వేచి ఉన్న భక్తులకు ఈఓ స్వయంగా మంచినీటి బాటిళ్లను అందజేసి భక్తుల మనసులు గెలుచుకున్నారు.?భక్తులు ఎండ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఉచిత దర్శన క్యూలైన్లతో పాటు, రూ. 100, రూ. 300 క్యూలైన్లను ఈఓ నిరంతరం పర్యవేక్షించారు. ?క్యూలైన్లలో ఉన్న భక్తులకు ఎక్కడికక్కడ చల్లని మజ్జిగ, తాగునీరు అందేలా దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు డిప్యూటీ ఇంజనీర్ ఇంచార్జ్ డి వి ఎస్ రామరాజు ,తాతాజీ, ఏఈ , తిరుపతి, ఇంజనీరింగ్ సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. భక్తులకు లడ్డూ, పులిహోర, ప్రసాదం త్వరితగతిన అందేలా చూసేందుకు ప్రసాద విక్రయ కౌంటర్ల సంఖ్యను తక్షణమే పెంచారు. కౌంటర్ల వద్ద సమయం వృథా కాకుండా భక్తులకు వేగంగా ప్రసాదాలు అందేలా సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణ అధికారి నర్సింగరావు, సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు.అదేవిధంగా, ఆలయ పరిసరాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఆలయం లోపల, వెలుపల ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయిస్తూ, పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచేలా శానిటరీ, ఏఈఓ పంతం శ్రీనివాస్ పర్యవేక్షణ అధికారి సునీల్ కు,సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.?భక్తుల సేవే పరమావధిగా దేవస్థానం యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండి సేవలు అందించడంతో, ఇంతటి ఎండల్లోనూ భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వామివారిని దర్శించుకుని దేవస్థాన ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు సర్వే..!

## ప్రత్యేక యాప్‌లో వివరాల నమోదు

**ఆనందపురం , మే 23 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలంలో దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు సర్వే కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతోంది. మండల భవిత కేంద్రం ఆధ్వర్యంలో సహిత విద్యా ఉ పాధ్యాయులు కలమట శ్రీనివాస్‌రావు, ఐ. నాగమణి గ్రామాల వారీగా పర్యటిస్తూ దివ్యాంగ విద్యార్థుల వివరాలను సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు విద్యకు దూరంగా ఉన్న ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి వారికి విద్యావకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. సర్వే సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి దివ్యాంగ చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, విద్యా స్థితి, కుటుంబ నేపథ్యం వంటి వివరాలను నమోదు చేస్తున్నారు. అనంతరం ఆ సమాచారాన్ని ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో అప్లోడ్ చేస్తున్నారు. ఈ డేటా ఆధారంగా విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు సమీప పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించేందుకు అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఒక్క దివ్యాంగ విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఈ గుర్తింపు సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యపై అవగాహన తక్కువగా ఉండటం వల్ల పాఠశాలలకు రాని చిన్నారులను గుర్తించి వారికి తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావడంపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా



సహిత విద్యా సమన్వయకర్త యు. నీరజ పర్యవేక్షించారు. సర్వే నిర్వహణ విధానం, వివరాల నమోదు, యాప్ వినియోగంపై సహిత విద్యా ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రతి దివ్యాంగ విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి తమ పరిసర ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగ విద్యార్థుల వివరాలను ఉ పాధ్యాయులకు తెలియజేయాలని అధికారులు కోరుతున్నారు. దివ్యాంగ చిన్నారుల భవిష్యత్తును మెరుగుపరచడంలో ఈ సర్వే కీలక పాత్ర పోషిస్తుందని విద్యాశాఖ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అనకాపల్లి-విశాఖపట్నం జోన్-1 టీడీపీ కో-ఆర్డినేటర్‌గా బెందాళం అశోక్



**విశాఖపట్నం , మే 23 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి-విశాఖపట్నం జోన్-1 తెలుగుదేశం పార్టీ కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, మొదటిసారిగా విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ని,విశాఖ టీడీపీ పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి , జీవీఎంసీ 33వ వార్డు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ తిరుమల దేవి చక్రవర్తి, మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు పలు సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు.

# బక్రీద్ వేళ అక్రమ
# పశువుల రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : సీఐ ఎం. వినోద్ బాబు**



**చింతపల్లి , మే 23 ( మనం న్యూస్ ) :** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాను పూర్తిగా అరికట్టేందుకు చింతపల్లి పోలీసులు అప్రమత్తమయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చెక్‌పోస్టులు, ప్రధాన రహదారులు, ఏజెన్సీ సరిహద్దు ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చింతపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. వినోద్ బాబు తెలిపారు. పండుగ సమయాల్లో కొంతమంది అక్రమ మార్గాల్లో పశువులను రవాణా చేసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. జంతు సంరక్షణ చట్టాలు, జంతువులపై క్రూరత్వం నివారణ చట్టాల అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా లేదా చట్ట విరుద్ధంగా పశువులను తరలించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాల తనిఖీలు మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. అనుమానాస్పదంగా సంచరించే వాహనాలను ఆపి పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నామని చెప్పారు. పశువులను తరలించే వాహనాలకు అవసరమైన పత్రాలు, రవాణా అనుమతులు, జంతు సంక్షేమ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్న అంశాలపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. హైకోర్టు మరియు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జంతువులపై క్రూరత్వం, అక్రమ రవాణా, అనధికార వధ వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. జంతువులను ఇరుకైన వాహనాల్లో తరలించడం, ఆహారం లేదా నీరు లేకుండా తరలించడం వంటి చర్యలు కూడా చట్టరీత్యా నేరమని గుర్తు చేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. ఎక్కడైనా అక్రమ పశువుల రవాణా, అనుమానాస్పద వాహనాలు లేదా జంతువులపై క్రూరత్వం గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతో చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టి జంతు సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టినట్లు సీఐ ఎం. వినోద్ బాబు వెల్లడించారు.

# అయోమయంగా జీవీఎంసీ
# వార్డుల విభజన..సిటీ ప్లానర్ కు నివేదిక



**ఆనందపురం , మే 23 ( మనం న్యూస్ ) :** జివిఎంసీ పరిధిలో చేపట్టిన వార్డుల పునర్విభజనలో అనేక అసంబద్ధతలు ఉన్నాయని చంద్రంపాలెం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొత్తగా ఏర్పాటు చేయనున్న 8వ వార్డు విభజన పూర్తిగా అస్తవ్యస్తంగా ఉందని వారు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన స్మశాన వాటికను గ్రామ పరిధి నుంచి వేరు చేసి మరో వార్డులో చేర్చడం ప్రజలకు తీవ్ర అసౌకర్యాలను కలిగించే అంశమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో శనివారం గ్రామస్తుల ప్రతినిధులు జివిఎంసీ చీఫ్ సిటీ ప్లానర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. చంద్రంపాలెం గ్రామం మరియు గ్రామానికి చెందిన స్మశాన వాటికను ఒకే వార్డులో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. ప్రజల భావోద్వేగాలకు, గ్రామ పరిపాలనా సౌలభ్యానికి అనుగుణంగా వార్డుల విభజన ఉండాలని వారు కోరారు. స్మశాన వాటిక గ్రామానికి ఎంతోకాలంగా అనుబంధంగా ఉందని, దానిని వేరు చేయడం వల్ల భవిష్యత్తులో పరిపాలనా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని జివిఎంసీ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిళ్లా చంద్రశేఖర్, పిళ్లా శ్రీనివాసరావు, జగుపిల్లి నాని, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా రాము, పిళ్లా సూరిబాబు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా మోహన్ శివకృష్ణ, పోతిన పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డులో ఆపరేషన్ క్లీన్ స్వీప్

## పాల్గొన్నా మాజీ కార్పొరేటర్ బొండా జగన్నాథం



**విశాఖపట్నం , మే 23 ( మనం న్యూస్ ) :** ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి లక్ష్మీపురంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొని మార్కెట్ ఏరియా రోడ్లను జీవీఎంసీ సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య ఆయన మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనం ఆరోగ్యకరమైన జీవితం జీవించవచ్చని అందరూ ఫ్రైడే డ్రైడే, స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలను ఏ విధంగా పాటిస్తున్నారో అదేవిధంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, సిరసపల్లి బాబురావు,బొడ్డా ప్రకాష్, గండిమాన కనకరాజు, వెంకటరావు, తిరుమల నగర్ అసోసియేషన్ సిబ్బంది , శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, జీవీఎంసీ శానిటేషన్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 32వ వార్డులో ఆపరేషన్ క్లీన్ స్లీప్

## - అల్లిపురం పరిశుభ్రతే లక్ష్యంగా కార్యక్రమం
## - ప్రజలు భాగస్వామ్యం కావాలని డాక్టర్ కందుల పిలుపు



**విశాఖపట్నం , మే 23 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిశుభ్రమైన, సుస్థిర అభివృద్ధి సాధించిన ఆదర్శ రాష్ట్రంగా మార్చడానికి చేపట్టిన ఒక సమగ్ర ఉద్యమం "స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" అని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, 32 వ వార్డు మాజీ కార్పొరేటర్, కె ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం, పౌరులు భాగస్వామ్యమై పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 32వ వార్డు అల్లిపురం పరిసర ప్రాంతాలలో డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలోఆపరేషన్ క్లీన్ స్లీప్ "ఒక రాష్ట్రం ఒక పరిశుభ్రత లక్ష్యం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరు వైపులా పరిసరాలను స్థానిక నాయకులతో కలిసి చీపురులు పట్టి స్వయంగా శుభ్రం చేశారు. రోడ్డు పక్కన ఉన్న వ్యర్థాలను,పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం వ్యర్థాలను చెత్త తరలించే వాహనాల్లో వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ను పరిశుభ్రమైన రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్, స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలతో పల్లెలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రానున్న నెల రోజులపాటు పట్టణాల్లో పరిసరాలలో శుభ్రం చేయడం, ప్రజలను భాగస్వామ్యం చేయడం కోసం "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.

విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడం కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలన్నారు. నగర పరిధిలోని అన్ని వార్డుల్లో కూటమి నాయకులు, నగరపాలక అధికారులతో కలిసి ప్రజలను భాగస్వామ్యం చేసుకొని,పరిశుభ్రత యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా విశాఖను స్వచ్ఛ విశాఖ నగరంగా మార్చాలన్నారు.

ఈ కార్యక్రమంలో 32 వ వార్డు ఎస్పై కీర్తి, సెక్రటరీలు, పిహెచ్ మేస్త్రి, సూపర్వైజర్, పిహెచ్ స్టాప్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆనందపురం సమీపంలో కారు ప్రమాదం



**ఆనందపురం , మే 23 ( మనం న్యూస్ ) :** ఆనందపురం - తగరపువలస జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు స్వల్పంగా గాయపడ్డారు. భీమవరం నుంచి విశాఖపట్నంలో జరుగుతున్న వివాహ కార్యక్రమానికి వెళ్తున్న కారు ముందుగా ప్రయాణిస్తుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తుతెలియని భారీవాహనం ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు కారు అదుపుతప్పి పల్టీలు కొట్టి రహదారి మధ్యనున్న విభజన ప్రదేశంలో ఆగిపోయింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురిలో డ్రైవర్ కొంగ శ్రీకాంత్‌కు వెన్నునొప్పి కలగడంతో స్థానికులు వెంటనే అత్యవసర వైద్యసేవలకు సమాచారం అందించారు. అనంతరం అక్కడికి చేరుకున్న అత్యవసర వైద్యసిబ్బంది ఆయనను తగరపువలసలోని ఎన్ఆర్ఐ వైద్యశాలకు తరలించారు. మిగిలిన ప్రయాణికులు సురక్షితంగా బయటపడినట్లు సమాచారం. ప్రమాదానికి గురైన కారు సంఖ్య ఏపీ 40 ఎల్ఎన్ 5945 కాగా, అది హ్యుందాయ్ సంస్థకు చెందినదిగా తెలిసింది. డ్రైవర్ కొంగ శ్రీకాంత్ (40) భీమవరం పట్టణంలోని బీఎన్ఆర్ కళాశాల సమీపం, నూకల రామాంజనేయులు వీధికి చెందినవారు. ఆయనతో పాటు భార్య మనుకొండ అనూష (35), సనమండ దైవకుమారి (59), సరెళ్ల విజయ ప్రియదర్శిని (57) ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగినప్పటికీ రహదారిపై రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగలేదని స్థానికులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన భారీవాహనం ఘటన అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# వెంకమ్మ చెరువు గెడ్డ మాయం..!

- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం
- గెడ్డలో పక్కా భవనాల నిర్మాణం




**పార్వతీపురం , మే 23 ( మనం న్యూస్ ) :** పార్వతీపురం మండలంలోని వెంకమ్మ చెరువు గెడ్డ మాయమవుతోందని కాంగ్రెస్, బీసీవై పార్టీల నాయకులతో పాటు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు అన్నారు. శనివారం వై కే ఎం కాలనీ సమీపంలో గల అఫీషియల్ కాలనీ వద్ద వెంకమ్మ చెరువు గడ్డను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, ఎస్సీ సెల్ కోర్డినేటర్ కోలా కిరణ్ కుమార్, ఓ బి సి చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, పార్వతీపురం మండల అధ్యక్షులు బంకురు సూర్య ప్రకాష్ రావు, మహిళా నాయకురాలు బసవ వసుంధర, భారత చైతన్య యువజన పార్టీ జిల్లా కన్వీనర్ మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి, జంఝావతి సాధన సమితి ప్రతినిధులు పల్లి రాజ్ గోపాల్ నాయుడు, వారణాసి శ్రీహరి, చుక్క చంద్రరావు, మేడిశెట్టి రామచంద్రరావు, రిటైర్డ్ గణపతి రావు, న్యాయవాది ఎం.వెంకటరమణ వెంకమ్మ చెరువు నుండి ఆఫీసియల్ కాలనీ మీదుగా లంకెల చెరువుకు నీరు ప్రవహించే గెడ్డ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెడ్డ దాదాపు కబ్జాకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డలో పక్కా భవనాలు నిర్మాణం జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, పంచాయితీ, మునిసిపాలిటీ, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. కళ్ళ ముందే గెడ్డను కబ్జా చేసి పక్కా భవనాలు నిర్మిస్తున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. కొంతమంది కబ్జాదారులు రికార్డులు తారుమారు చేసి గెడ్డను కబ్జా చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై తక్షణమే అధికారులు పాత రికార్డుల ప్రకారం గెడ్డను సర్వే చేయించి వెంకమ్మ చెరువు నుండి లంకెల చెరువు వరకు గల గెడ్డ ప్రాంతాన్ని హద్దులు నిర్ణయుంచి అభివృద్ధి చేయాలన్నారు. కబ్జాదారులు వెంట ఎంతటి అధికార బలం ఉన్నప్పటికీ నీటి వనరులను రక్షించే సుప్రీంకోర్టు ఆదేశాలను అధికారులు అమలు చేయాలన్నారు. తరాలుగా ప్రవహిస్తున్న గెడ్డ నడిబొడ్డున కట్టడాలు చూసి ప్రజలు విస్తు పోవడం, యావగించుకోవడం అధికారులకు, పాలకులకు కాసింత సిగ్గు అనిపించకపోవడం బాధాకరమన్నారు. గెడ్డవాలు ప్రాంతంలో పక్కా నిర్మాణాలు జరిగితే ఆ ప్రవాహం ఎటు వెళ్తుందని ప్రశ్నించారు. కాలనీ తప్పనిసరిగా ముంపుకు గురవుతుందన్నారు. పార్వతీపురంలో జిరాయితి సర్వే నెంబర్లు వేసి ప్రభుత్వ చెరువులు, గెడ్డలు మాయం చేయటం ఆనవాయితీగా వస్తుందన్నారు. అటువంటి వారికి తగిన బుద్ధి చెబుతామన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి గెడ్డను సర్వే చేయించి, హద్దులు నిర్ణయించి, నీటి ప్రవాహానికి అనుకూలంగా జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలన్నారు. కబ్జాకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత సిబ్బందిని విధుల నుండి తొలగించాలన్నారు. లేనిపక్షంలో తాము న్యాయ పోరాటానికి సిద్ధమవుతామన్నారు. బెలగాం వరహాల గడ్డ నుండి సురేష్ స్కూల్ వరకు ఉన్న నీటి ప్రవాహ వాలు గెడ్డ స్థలం పూర్తిగా కనుమరుగైందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించాలని కోరారు. ఈ గెడ్డ మాయం విషయంలో మాజీ, తాజా పార్వతీపురం పాలకులు స్పందించాలన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన వారికి ప్రభుత్వ ఆస్తులను కాపాడే బాధ్యత ఉంటుందన్నారు. దీనికి సంబంధించి సోమవారం పార్వతీపురం పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# మహానాడుపై లోకేష్ జూమ్ కాల్ లో పాల్గొన్న గంటా

**విశాఖపట్నం , మే 23 ( మనం న్యూస్ ) :** మహానాడు వీక్షణ కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా చూడాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా క్లస్టర్, కో క్లస్టర్ ఇంచార్జులతో శనివారం ఆయన నిర్వహించిన జూమ్ కాల్ లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. భీమిలిలో 12 క్లస్టర్లు ఉండగా ప్రతి క్లస్టర్ లో నాయకులకు హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు. వేదిక మ్యాపింగ్ చేసి ఇద్దరు సాంకేతిక నిపుణులను సిద్ధం చేయాలన్నారు. మే 26 సాయంత్రం 4 గంటలకు వీక్షణ కార్యక్రమాన్ని టెస్టింగ్ చేస్తారు. ఈనెల 27, 28 తేదీల్లో జరిగే మహానాడు వీక్షణ కార్యక్రమ పరిశీలన బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు. సీనియర్ పార్టీ నాయకులను, కార్యకర్తలను సన్మానించాలని నిర్ణయించారు. వైసీపీ హయాంలో వేధింపులకు గురైన టీడీపీ కుటుంబాలను ఈ సమావేశాలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. ఎల్లో బ్రాండింగ్ జోన్ ఏర్పాటు చేసి, క్లస్టర్ స్థాయి సమావేశాలను నిర్వహించాల్సిందిగా చెప్పారు.



## మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో ఘోర ప్రమాదం..పలువురికి గాయాలు



**ముంచంగి పుట్టు , మే 23 ( మనం న్యూస్ ) :** ఆంధ్రా ఒరిస్సా సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. జల విద్యుత్ కేంద్రం పవర్ హౌస్ లో ట్రాన్స్ఫార్మర్ పేలి పోయింది? దీంతోమంటలు చెలరేగాయి , మంటల్లో చిక్కుకున్న కేబుల్ వైర్లు దగ్ధమవుతున్నాయి, మంటల్లో కొంతమందికి గాయాలయిట్లు తెలుస్తోంది, వేసవి సెలవులు కావడంతో జల విద్యుత్ కేంద్రం వద్ద పర్యాటకుల రద్దీ అధికంగా ఉంది.పవర్ హౌస్ మొదటి అంతస్తులో పలువురు చిక్కుకున్నారు. సహాయ చర్యలు చేపట్టేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

## వైభవుడు క్షేత్రంలో సప్త ప్రదక్షిణలు ప్రారంభం



**విశాఖపట్నం, మే 23 ( మనం న్యూస్ ) :** కప్పరాడ ఎన్ జి జి ఓ ఎస్ కాలనీ నందు వేంచేసి ఉన్న శ్రీ శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం ఉదయం 10 :30కు సప్త ప్రదక్షిణలును ఆలయ కార్యనిర్వహణ అధికారి అధికారి బండారు ప్రసాద్ అర్చక బృందం తొ కలిసి ప్రారంభించారు.కలియుగంలో భక్తుల ఈతి బాధలు నెరవేరుటకు వారి జన్మ నామ నక్షత్రం కు అనుసంధానమైన నాలుగు పాదాల విష్ణు సహస్రనామాన్ని పఠిస్తూ శ్రీ స్వామివారి క్షేత్రంలో ప్రదక్షిణ చేయుట వలన వారి కోరికలు త్వరిత గతిన నెరవేరుతాయి అని సద ఉద్దేశ్యం తొ ఈ విధంగా శ్రీ స్వామివారి ఏడు శనివారాలు సప్త ప్రదక్షణలు చేయుటకు గాను ప్రత్యేకంగా శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి చిత్రంతో కూడిన ప్రత్యేక కార్డును ముద్రించారు. మొదటి శనివారం ప్రారంభం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వారి జన్మ నక్షత్రం శ్లోకంను పట్టిస్తూ సప్త ప్రదక్షిణలు చేసి అనంతరం క్షేత్రం నందు ఉన్న అఖండ దీపంలో స్వయంగా ఆవు నెయ్యి సమర్పించి ఆనందించినారు. శ్రీ స్వామివారి దర్శనముకు ప్రదక్షణకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండ కార్యనిర్వాహణ అధికారి బండారు ప్రసాద్ మంచినీరు మజ్జిగ మరియు స్వామివారి ప్రసాదము ఏర్పాటు చేసినారు ప్రదక్షణ అనంతరం సుమారు 500 మంది భక్తులకు అన్న ప్రసాదాన్ని దేవస్థానం వారు ఏర్పాటు చేశారు.



# అబద్ధం - ఆరాచకమే జగన్ రాజకీయ సిద్ధాంతం

- అభివృద్ధిని డైవర్ట్ చేసేందుకే మూడు నెలలకు ఒకసారి ప్రెస్‌మీట్
- కక్షసాధింపులు, శవ రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పే 11 సీట్లు
- 2029లో జగన్‌కు ప్రజలు శాశ్వత రాజకీయ సన్యాసం ఖాయం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**అమరావతి / విశాఖపట్నం , మే 23 ( మనం న్యూస్ ) :** అబద్ధాలే ఆయుధంగా, అరాచకాలే రాజకీయంగా ముందుకు సాగిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో వస్తున్న సానుకూల స్పందనను మళ్లించేందుకే జగన్ రెడ్డి మూడు నెలలకు ఒకసారి ప్రెస్‌మీట్లు పెట్టి రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు.

**అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ డ్రామాలు**

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత మూడు నెలల్లో రాష్ట్రానికి క్యారియర్, రాయల్ ఎన్‌ఫీల్డ్, ఏ ఎం సి ఏ వంటి ప్రతిష్ఠాత్మక పెట్టుబడులు వచ్చాయని, ఎస్ ఏ ఈ ఎల్ సంస్థ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని, విశ్వవిద్యాలయాల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని గుర్తుచేశారు. రాయలసీమకు రూ.లక్ష కోట్లతో ఉద్యానవన హబ్ ప్రకటించిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకుపోతుంటే ఓర్వలేక జగన్ రెడ్డి ప్రెస్‌మీట్ పేరుతో గంటల తరబడి అసత్య ప్రచారం చేసి మళ్లీ బెంగళూరుకు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు.ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒక్క శాశ్వత అభివృద్ధి పని చేయని జగన్ ఇప్పుడు తానే రాష్ట్రాన్ని ఉద్ధరించానని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. అరాచకాలు, కక్షసాధింపులు, ఫ్యాక్షన్ రాజకీయాలు, శవ రాజకీయాలకు ప్రజలు ఇప్పటికే తీర్పు ఇచ్చారని, అందుకే వైఎస్సార్సీపీని 11 సీట్లకే పరిమితం చేశారని పేర్కొన్నారు. ప్రజలు అభివృద్ధికి, విధ్వంసానికి మధ్య తేడాను స్పష్టంగా గుర్తించారని అన్నారు.

**బాబాయి హత్య కేసులో జగన్ తడబాటు ఎందుకు?**

బాబాయి హత్య కేసుపై జగన్ వైఖరిలోని తడబాటును ప్రజలు గమనిస్తున్నారని పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. "గుండెపోటు" అని మొదట చెప్పింది జగన్ కాదా? "నారాసుర రక్త చరిత్ర" అంటూ ప్రచారం చేసింది జగన్ కాదా? సీబీఐ విచారణ కోరింది కూడా జగన్ కాదా? ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు నిజాన్ని బయటపెట్టకుండా ఎందుకు మౌనం వహించారని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ అదే కేసును చంద్రబాబుపై నెట్టేందుకు ప్రయత్నించడం వెనుక అసలు భయం ఏమిటో ప్రజలకు అర్థమవుతోందన్నారు.

**శవ రాజకీయాలు వైఎస్సార్ కుటుంబానికే సొంతం**


తండ్రి శవం ఎదురుగా పెట్టుకుని రాజకీయాలు చేసిన చరిత్ర వైఎస్సార్ కుటుంబానిదేనని, ఇప్పుడు అదే రాజకీయ సంస్కృతిని కొనసాగిస్తూ ప్రజలను మభ్యపెట్టాలని జగన్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తోంది "రాజారెడ్డి రాజ్యాంగం" కాదని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమని స్పష్టం చేశారు. ప్రజలు ఇక ఫ్యూడల్ రాజకీయాలను నమ్మే పరిస్థితిలో లేరని, 2029 ఎన్నికల్లో జగన్‌కు శాశ్వత రాజకీయ సన్యాసం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఏజెన్సీలో ఎండల తీవ్రత.. కులాయిల వద్ద దాహం తీర్చుకుంటున్న పశువులు

## మండుతున్న భానుడితో మూగజీవాల అవస్థలు

**చింతపల్లి , మే 23 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఎండలు భగ్గుమంటున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలతో పాటు మూగజీవాలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అడవులు, పొలాల్లో తిరిగే పశువులు దాహంతో అలమటిస్తూ గ్రామాల్లో ఉన్న నీటి కుళాయిల వద్దకు చేరుకుంటున్నాయి. ఆవులు కుళాయిల చుట్టూ చేరి నీరు త్రాగుతున్న దృశ్యం హృదయాన్ని కదిలిస్తోంది. చుట్టుపక్కల నీటి వనరులు ఎండిపోవడంతో ఈ పశువులు గ్రామంలోని కుళాయిల దగ్గర దాహం తీర్చుకుంటున్నాయి. ఎండ తీవ్రత కారణంగా అలసిపోయిన పశువులు చెట్ల నీడలో నిలబడి కొంత ఉపశమనం పొందేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో చెరువులు,





వాగులు, చిన్న నీటి గుంటలు ఎండిపోవడంతో పశువులకు తాగునీరు దొరకడం కష్టంగా మారింది. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. గ్రామస్తులు తమవంతుగా కుళాయిల వద్ద నీటి సదుపాయం కల్పిస్తూ మూగజీవాల దాహం తీర్చేందుకు సహాయం చేస్తున్నారు. వేసవి మరింత తీవ్రమయ్యే అవకాశముండటంతో అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పశువుల కోసం ప్రత్యేక నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో తాగునీటి సరఫరా పెంచాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. "మాట్లాడలేని ఈ మూగజీవాల దాహం తీర్చడం మన అందరి బాధ్యత" అని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు.

# మైదానాలకు మన్యం పనస

### తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ రైతులను నష్టపరుస్తున్న దళారులు






**చింతపల్లి , మే 23 ( మనం న్యూస్ ) :** అల్లూరి మన్యం ప్రాంతంలో విస్తారంగా పండే పనస కూరలు, పనసపండ్లు అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి మైదాన ప్రాంతాలకు తరలిస్తున్న దళారుల వ్యవహారం గిరిజన రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. రైతుల వద్ద కేజీకి కేవలం ?5 చొప్పున కొనుగోలు చేస్తున్న వ్యాపారులు, అదే పనస ఉత్పత్తులను ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ భారీ లాభాలు పొందుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం మన్యం ప్రాంతంలో పనస సీజన్ కొనసాగుతుండటంతో గ్రామాలకు వ్యాపారులు చేరుకుని రైతుల నుంచి పెద్ద ఎత్తున పనస కూరలు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ ధరలపై సరైన అవగాహన లేకపోవడంతో గిరిజన రైతులు తక్కువ ధరకే తమ ఉత్పత్తులను విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మధ్యలో దళారులు అధిక లాభాలు పొందుతుండగా, రైతులకు మాత్రం శ్రమకు తగిన ఆదాయం దక్కడం లేదు. పనసపండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ప్రకృతి వరంగా గుర్తింపు పొందింది. పనస కూరకు కూడా ప్రస్తుతం మైదాన ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉంది. అయినప్పటికీ మన్యం రైతులకు సరైన ధర అందకపోవడం బాధాకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక మన ప్రాంతంలోనే పనసపండు కొనుగోలు చేయాలన్నా ప్రజలు అధిక ధరలు చెల్లించాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి గిరిజన రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు మధ్యవర్తుల దోపిడీని అరికట్టాలని రైతులు కోరుతున్నారు.




# మధురవాడ హైవేపై ప్రమాదం..యువకుడు మృతి



**ఆనందపురం , మే 23 ( మనం న్యూస్ ) :** మధురవాడ పీ.ఎం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధి మారికవలస వైఎస్సార్ కాలనీ జంక్షన్ సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శ్రీకాకుళం నుండి విశాఖపట్నం వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో యువకుడు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు.మృతుడు మోహన్ రావు (26),విజయనగరం జిల్లా బొబ్బిలి నివాసి.దత్తిరాజేరు మండలం,కృష్ణాపూర్ దేవ్ దేవ్రం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు.మధురవాడ బోరవానిపాలెం సమీపంలోని ఐకానిక్ రెడీమిక్స్ ప్లాంట్‌లో వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు.

బోరవానిపాలెం నుండి కొమ్మది వైపు హైవేపై వెళ్తుండగా నూతన పెట్రోల్ బంక్ వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పీఎం పాలెం ట్రాఫిక్ సీఐ సాయి,ఎస్ఐ ఎ.మన్మధరావు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు.హైవేపై నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. పీ.ఎం.పాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిడుగుపాటుకు రెండు కొబ్బరి చెట్లు దగ్ధం ..!!

### భారీ గాలులతో భయభ్రాంతులు

**ఆనందపురం , మే 23 ( మనం న్యూస్ ) :** ఆనందపురం, భీమిలి, తగరపువలస ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి ప్రకృతి కన్నెర్ర జేసింది. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు ఈ ప్రాంతంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి, భయంకరమైన ఈదురుగాలులు వీచాయి. దీనికి తోడు ఎడతెరిపి లేకుండా వచ్చిన ఉరుములు, మెరుపులతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. తీవ్రమైన గాలుల కారణంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కరెంట్ పూర్తిగా నిలిచిపోవడంతో పలు ప్రాంతాలు అంధకారంలో మునిగిపోయాయి. భీమిలి బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్న అంబటి శంకరరావు ఇంటి సమీపంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో పిడుగు పడింది. ఈ పిడుగుపాటుకు అక్కడ ఉన్న రెండు కొబ్బరి చెట్లు అంటుకుని,





పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఆకాశాన్ని తాకుతున్నట్లు లేచిన ఆ మంటలను చూసి చుట్టుపక్కల నివాసితులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనయ్యారు. దాదాపు గంటకు పైగా నిర్విరామంగా మెరుపులు రావడంతో పాటు, ఈ ప్రాంతంలో పలుచోట్ల పిడుగులు పడ్డాయి. ఈ అకాల గాలులు, పిడుగుల ధాటికి ఈ ప్రాంతంలో సాగవుతున్న మామిడి తోటలు దెబ్బతిన్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న మామిడి కాయలు రాలిపోవడంతో మామిడి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని, తాము కోలుకోలేని విధంగా నష్టపోయామని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దోమల నివారణ కు ప్రత్యేక చర్యలు

**అనకాపల్లి / చీడికాడ , మే 23 ( మనం న్యూస్ ) :** గ్రామీణ ప్రాంతాల్లో దోమల నివారణకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. వర్షాలు ప్రారంభమైన వెంటనే దోమలు విజృంభించి గ్రామాల లో ప్రజలను రోగాల బారిన పడేస్తున్న గ్రామాలను గుర్తించిన వైద్య సిబ్బంది ముందస్తు చర్యల్లో భాగంగా దోమలు నివారణ పై నిగా పెట్టారు. చీడికాడ మండలంలోని సిరి జామ్ సచివాలయ పరిధిలో గొప్పూరు, కొండంపూడి, జయ పురం, ముడిచెర్ల, ఎస్ గదబోరు, ఎల్ ఎన్ పురం, గ్రామాలను గుర్తించిన వైద్య సిబ్బంది ఆ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్మూలన తోపాటు దోమలు నివారిం చేందుకు నడుంబించారు. ఇందులో భాగంగా ఐఆర్ఎస్



5 శాతం మందును మొదటి విడతగా స్ప్రేయింగ్ నిర్వహించారు. ఇళ్లల్లో ,దోమలు ఉండే ప్రాంతాల్లో స్ప్రింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుగుణ కుమారి, హెచ్ వి భవాని, హెల్త్ అసిస్టెంట్ చినబాబు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వి.మాడుగుల లో గ్యాస్ కష్టాలు...!?

## అధికారుల నిర్లక్ష్యం.. వినియోగదారులకు ఇబ్బంది కరం

**అనకాపల్లి / వి. మాడుగుల, మే 23 ( మనం న్యూస్ ) :** వినియోగదారులకు గ్యాస్ కష్టాలు లేకుండా చూడాలని, సకాలంలో గ్యాస్ అందించాలని ప్రభుత్వం అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యమో లేక నిర్వాహకుల లోపమో కానీ వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అనకాపల్లి జిల్లా విమాడుగుల మండల కేంద్రంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా మండల ప్రజలకు గ్యాస్ సరఫరా జరిగేది. అయితే లైసెన్స్ దారుడు మృతిచెందగా ఆ విషయాన్ని బయట పెట్టకుండా మరో వ్యక్తి నిబంధనలకు వ్యతిరేకంగా కొన్ని ఏళ్ల పాటు నిర్వహించినట్లు తెలుస్తోంది. లైసెన్స్ దారడం మృతి చెందినప్పటికీ అదే లైసెన్స్ మీద కొన్ని ఏళ్లపాటు ఏ విధంగా నిర్వహించారో దానికి సంబంధిత మండల స్థాయి అధికారులు ఏ విధంగా సహకరించారో కూడా అంతుచిక్కడం లేదు. ఇటీవల గ్యాస్ కష్టాలు ప్రారంభం కావడంతో ఓటీపీలు వచ్చినప్పటికీ వినోగుదారులకు గ్యాస్ అందేది కాదని, ఇంటింటికి తీసుకువెళ్లి గ్యాస్ ఇవ్వాల్సింది పోయి గోదాము వద్ద ఇచ్చేవారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా కొన్నాళ్లపాటు జరిగిన అనంతరం కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ విషయం బయటకు పొక్కడంతో అధికారుల స్పందించి గ్యాస్ గోదామును మూసివేశారు. దీంతో మండలంలోని వినియోగదారులకు కష్టాలు ప్రారంభమయ్యాయి. మాడుగుల మండల భారత్ గ్యాస్ లబ్ధిదారులకు దేవరాపల్లి, కసింకోట, పాడేరు ప్రాంత డీలర్లకు అప్పగించారని వారి ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నారని తెలుస్తోంది. అయితే ప్రస్తుతం బాధ్యతలు తీసుకున్న డీలర్లు రోజుకు బలోరపై సిలిండర్లు తీసుకువచ్చి లబ్ధిదారులకు అందజేస్తున్నారు. వారు వచ్చినా అనంతరం ఓటీపీలు తీసుకోవడం వంటి నిబంధనలు వల్ల సమయం పడుతుండగా కొంతమందికే సిలిండర్లు అందుతున్నాయి మిగిలిన వారికి అందడం లేదని ఆరోపణలు లేకపోలేదు. అసలే వేసవి కాలం ఆపై సకాలంలో గ్యాస్ అందక అనేక కుటుంబాలు వంటలు చేసుకోలేక అనేక అవస్థలు పడుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. గ్యాస్ వ్యాన్ వచ్చిందంటే చాలు జనాలు పరుగులు పరుగులు తీస్తూ క్యూ లైన్ లో కాస్తున్నారు. అయినా కొంతమందికి అంది కొంతమందికి అందకపోవడంతో నిరాశతో వినతిగుతున్న సంఘటనలు లేకపోలేదు. ఈ సమస్య రావడానికి కారణం ఎవరన్నది అంతు చిక్కడం లేదు. గతంలో లైసెన్స్ దారుడు మృతిచెందగా ఏజెన్సీ ఇప్పటివరకు నిర్వహించిన వ్యక్తి ఏ విధంగా నిర్వహించారో తెలియడం లేదు. మండల రెవెన్యూ అధికారి కానీ సివిల్ సప్లై డి టి సైతం ఈ విషయంపై దృష్టి సారించ లేదంటే గ్యాస్ గోదాములపై అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. అప్పట్లోనే లైసెన్స్ దారు మృతి చెందిన వెంటనే మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి డీలర్ ను నియమించాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యం వ్యవహరించడం వల్ల ప్రస్తుతం లబ్ధిదారులు ఇబ్బందులు పడక తప్పడం లేదన్నది జగమెరిగిన సత్యంగా భావించవచ్చు.



నేడు మాడుగుల మండల ప్రజలు గ్యాస్ కోసం కష్టాలు పడుతున్నారంటే దానికి కారకులు గ్యాస్ డీలర్ లేక అధికారుల అన్నది అంత చిక్కని ప్రశ్నగా మారింది. దీనిపై అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో , సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తారో చూడాల్సిందే. మాడుగుల మండలం భారత్ గ్యాస్ అవస్థలు పడుతున్న లబ్ధిదారులు ఘాట్ రోడ్ జంక్షన్ వద్దకు చుట్టుపక్కల నాలుగు గ్రామాలను వచ్చిన గ్యాస్ లబ్ధిదారులు అక్కడ సౌకర్యాలు లేక మండే ఎండలో నుంచుని గంటల తరబడి గ్యాస్ విడిపించుకుని పట్టికెళ్తున్నారు అది కాక పేర్లు అవకత కూడా వస్తే ఇవ్వడం లేదని చెబుతున్నారు





## బిజెపి సిద్ధాంతాలు చాలా గొప్పవి : ద్వారపరెడ్డి

**అనకాపల్లి , మే 23 ( మనం న్యూస్ ) :** సంస్కృతి సంప్రదాయాలకు, దేశ భౌగోళిక అంశాలకు పెద్ద పీట వేయడంలో బిజెపి పార్టీ సిద్ధాంతాలు చాలా గొప్పవని, అనుసరణీయమని అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు పేర్కొన్నారు. చదువుల వారి వీధిలో ఉన్న అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా నుంచి పలువురు నాయకులు, వ్యాపారులు బిజెపి పార్టీలో చేరారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీజి ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా సాంప్రదాయ వృత్తుల ద్వారా జీవనం సాగించే వారికిఆర్థికసహాయం,నైపుణ్య శిక్షణ,ఆధునికపరికరాలు,తక్కువ వడ్డీ రుణాలు,మార్కెటింగ్ సహాయం లభించే విధంగా రూపకల్పన చేశారన్నారు. అనకాపల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిబొడ్డేడనాగేశ్వరరావుమాట్లాడుతూ వందల సంవత్సరాలుగా దేశంలో కుటీర పరిశ్రమలు బాగా ప్రాచుర్యం పొందాయని, అన్ని పూర్వీకుల నుంచి సంప్రదాయబద్ధంగా వస్తున్నాయని అటువంటి కులవృత్తులకు పెద్దపీట వేసి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా అద్భుతమైన పథకాలను ప్రధాని మోడీజీ ప్రవేశపెట్టి పక్కాగా అమలు చేయడం



గొప్పవిషయమన్నారు. బిజెపి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన నూతన సభ్యులను బిజెపి పార్టీ కండువా వేసి పరమేశ్వరరావు ఆహ్వానించారు.